# రామోజీరావు మృతి తెలుగు ప్రజానాకానికి తీరని లోటు: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, జూన్ 8( వాస్తవ తెలంగాణ ): ఈనాడు గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి తెలుగు ప్రజానీకానికి తీరనిలోటని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం రామోజీ ఫిలిం సిటీ లో రామోజీరావు పార్థివ దేహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీ రావు లాంటి దార్శనికులు నూటికో కోటికో ఒకరు. మీడియా సామ్రాజ్యాధినేత, భారతీయ సినిమా దిగ్గజం అయినటువంటి ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని స్పష్టం చేశారు . ఆయన మన మధ్యన ఇక లేరు అనే వార్త చాలా బాధాకరమని, చిన్నప్పటి నుండి ఈటీవీ వార్తలు చూస్తూ, ఈనాడు పేపర్ చదువుతూ పెరిగిన జ్ఞాపకాలే గుర-్తుకువస్తున్నాయని అన్నారు. ఎన్నో వేల కుటుంబాలకి ఉపాది కల్పించిన దార్శనికుడు అక్షరం ఆయుధం అయితే ఎలా ఉంటదో చూపించిన లెజెండ్ అని ఆయన కొనియాడారు .ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.సమాజ హితానికి రామోజీరావు చేసిన కృషికి పద్మవిభూషణ్ వరించిందని పేర్కొన్నారు. అనేక సంస్థలని స్థాపించి లక్షలాది మందికి ఉపాధి కల్పించిన మహోన్నతుడని ఎమ్మెల్యే వెల్లడించారు. పత్రికా రంగానికి సినిమా రంగానికి ఆయన చేసిన సేవలు ఎప్పుడూ గుర్తుండిపోతాయని అన్నారు.


# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు





ఉప్పల్, జూన్ 8( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నటరాజ కూచిపూడి డాన్స్ అకాడమీ కుమారి సుప్రియ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఝుమ్ ఝుమ్ తననన, గంధము పూయరుగా, మధురాష్టకం, శ్యామలే మీనాక్షి, గరుడగమనా, సరసములాడెతేందుకు , అన్నమాచార్యకీర్తన, మామవతు సరస్వతి, మూషిక వాహన, అయిగిరినందిని మొదలైన అంశాలను కళాకారులూ ప్రదర్శించారు. మనస్వి, వసుంధర, హస,హైన్దవి, సహస్ర,, ప్రణీత, చైత్ర , సాద్విక మొదలైనవారు ప్రదర్శించి ప్రదర్శించి మెప్పించారు.

# ఈనెల 10వ తేదీ నుండి ఉచిత యోగ శిక్ష ణ క్లాసులు




రామంతపూర్, జూన్ 8( వాస్తవ తెలంగాణ ): ఈనెల 21 వ తేది న జరుగబోయే 10 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం ను పురస్కరించుకొని ప్రజలలో యోగ, ఆరోగ్యం, ఆహారపు నియమాలు, చక్కని జీవన శైలి మరియు తదితర విషయాల మీద అవగాహన కలిగించేందుకు రామాంతపూర్ లోని బాలాభారతి పాఠశాల ప్రాంగణం నందు జూన్ 10 వ తేది నుండి 22 వ తేది వరకు ఉచిత యోగ క్లాసులు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ యోగ నిపుణులు తెరపిస్ట్ డాక్టర్ దొడ్డ సత్యా రెడ్డి తెలిపినారు. ఈ క్లాసులు ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ లో మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, థైరాయిడ్, మహిళల రుతుక్రమ సమస్యలు, మైగ్రేన్, శ్వాస కోశ సమస్యలు, నిద్ర లేమి, హృదయ, మోకాలు నొప్పి, మానసిక వత్తిడి మరియు తదితర సమస్యలు నివారించు కొ వచ్చును. వివరాలకై 9246173775 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని సూచించారు

# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

కూసుమంచి వాస్తవ తెలంగాణ : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కూస-ుమంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం, ఉచితంగా పుస్తకాలు అందజేస్తుందని తెలిపారు.



# మైనార్టీ నిరుపేద మహిళ మృతి, కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి





హబ్సిగూడ, జూన్ 8 ( వాస్తవ తెలంగాణ ): హబ్సిగూడ డివిజన్ ఓయూ క్యాంప్ -3 బస్తీలో పేద మైనార్టీ మహిళ మృతి చెందిన విషయం తెలుసుకొని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇం చార్జ్ మందముల పరమేశ్వర రెడ్డి ఆదేశాలమేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. పేద కుటుంబాలను ఆదుకునేందుకు మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ ,డివిజన్ జనరల్-సెక్రటరీ ధర్మేందర్ నాయక్(ధర్మా), చింతల బాబు రావు, జావిద్,శంకర్ ధర్మా రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణనగర్ కాలనీ లో పర్యటించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.





మౌలాలి, జూన్ 8( వాస్తవ తెలంగాణ ): మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోనీ కృష్ణనగర్ కాలనీలో తాగునీరు, డ్రైనేజీ, ఇతర స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బందికి, జలమండలి శాఖకు సమన్వయం చేస్తూ, కాలనీల సమస్యల దృష్ట్యా పూర్తి సహకారం కాలనీవాసులకు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్లోని ప్రజలు తన దృష్టికి తీసుకువస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి



తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులతో పాటు స్థానిక నాయకులు

# అక్షర యోధుడు రామోజీరావు మరణం జర్నలిజానికి తీరని లోటు



## -హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్

రామంతపూర్, జూన్ 8( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ ప్రధాన రహదారిలోని శివాజీ విగ్రహం వద్ద ఈనాడు గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత రామోజీరావు మృతికి సంతాపంగా శ్రద్ధాంజలి ఘటించారు. హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చేతన హరీష్ మాట్లాడుతూ.. అక్షర యోధుడైన రామోజీరావు మరణించడం జర్నలిజానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు.రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ .. కుటుంబం సభ్యులకూ ప్రగాఢ సానుభూతి ను తెలియజేశారు. కార్యక్రమంలో భాజపా మాజీ కౌన్సిలర్ తిండేరు హనుమంతరావు, భాజపా నాయకుడు గడ్డం





సాయి కిరణ్, హబ్సిగూడ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లా చారి, చింతకింది ప్రవీణ్, జిల్లా శ్రీనివాస్, సోమ శ్రీనివాస్,బానోత్ రమేష్ నాయక్, అల్కాపురి సురేష్, తుమ్మల రవి, అంజయ్య పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# బర్మా బజారు ప్రారంభించిన గిడ్డంగుల శాఖ ఛైర్మన్ రాయల్ నాగేశ్వరరావు

వాస్తవ తెలంగాణ కూసుమంచి: బర్మా బజార్ ను ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం నగరంలోని కస్బా బజార్ లో బర్మా బజార్ ను డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు హుస్సేన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,మూడుముంతల గంగరాజు, పాలకుర్తి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలి

**విద్యహక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు**

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా: సదాశివపేట అనుమతులు లేకుండాఅడ్మిషన్ చేస్తున్న పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలి. 2009 విద్య హక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ, బిసివిద్యార్థులకు 25% ఉచితవిద్యని అందించాలి. సంగారెడ్డి: భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ) ప్రారంభమవుతున్న ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర తెలంగాణ ఉపాధ్యక్షులు రజనీకాంత్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా కొన్ని ప్రవేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అడ్మిషన్ చేయడమే కాకుండా రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని అన్నారు అదేవిధంగా ఫీజులు అద్దులు లేకుండా మితమీరు పెంచుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర జలగల పిడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .అదేవిధంగా ఈ సంవత్సరం పూర్తి చేసిన పదో తరగతి విద్యార్థుల దగ్గర నుండి స్టడీస్ సర్టిఫికెట్ టిసి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు విద్య హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని. మండల విద్యాశాఖ అధికారులు పర్మిషన్ లేకుండా పాఠశాలలు నడుపుతు %బా.ఖ.+% చదివే విద్యార్థులకే 20వేల పైన ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దండుకుంటున్న అధికారులు పట్టించుకోవటం లేదని ఆయన అన్నారు. స్కూల్ అడ్మిషన్లు చేస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా విడ్డూరంగా ఉందని ప్రవేట్ పాఠశాలలో దాన దాహానికి పేద మధ్య తరగతి కుటుంబాలు నలిగిపోతున్న అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలి. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల వర్గాల విద్యార్థులకు 25% ఉచితంగా విద్యను అందించాలి. పాఠశాలలో





యూనిఫామ్ నోట్ బుక్స్ అమ్మకాలను నిషేధించాలి గుర్తింపు లేని పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. జూన్ 11 నుండి 16వ తేదీ వరకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు హైదరాబాదులో నిర్వహిస్తున్నామని వీటిని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేష్ , ఎర్రోళ్ల మహేష్,ఎస్ఎఫ్ఐ నాయకులు, సతీష్, వాణి, తదితరులు పాల్గొన్నారు

# నాగారం లో అక్రమనిర్మాణాల జోరు.

**కమిషనర్ తీరుతో మున్సిపాలిటీ ప్రజలు బేజారు.**

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటి పరిధి రాంపల్లి చౌరస్తా నుంచి రాంపల్లి కి వెళ్లే మెయిన్ రోడ్ తిరుపతి ఎలక్ట్రికల్ అండ్ లైటింగ్ స్టోర్ పక్కన స్థానిక నాయకుల అండదండలతో అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నా.. నాగారం మున్సిపల్ కమిషనర్ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నరూ. నాగారం మున్సిపాలిటీ కమిషనర్ తీరు అక్రమాలకు ఆజ్యం పోస్తున్నట్లుగా ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే గత మాసాల నుంచి నాగారం మున్సిపల్ పరిధిలో ఎన్నో అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్ల నిర్మాణాల తీరు చూస్తుంటే.. అడిగింది ఇచ్చుకో.. అనుకూలంగా అక్రమ నిర్మాణాలు చేసుకో అన్నట్లుగా ఉంది కమిషనర్ తీరు... ఈ



అక్రమ షెడ్ల నిర్మాణాల పై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కోరుచున్నారు.

# సర్కారు బడుల్లోని నాణ్యమైన విద్య ఎమ్మెల్యే



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో నాగలిగిద్ద మండలంలోని దామరగిద్ద గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి జ్యోతి ప్రజ్వల చేసి పాల్గొన్నారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ మన జీవితాల్లో విద్యా చాలా ముఖ్యమైనదని అన్నారు. నేటి విద్యార్థి రేపటి పౌరుడని ఎమ్మెల్యే గారు మాట్లాడారు సర్కార్బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఉపాధ్యాయులు విద్యార్థులకు యూనిఫామ్ పొద్దున టిఫిన్ మధ్యాహ్నం భోజనం అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా ఎం ఏ బీడీ చేసిన వారు ఉంటారని ఆయన తెలిపారు. ప్రవేట్ పాఠశాలలో వెళ్ళినట్లయితే ఫీజుల మోత మోగిపోతుందని తెలిపారు. అలాంటప్పుడు అన్ని ఫ్రీగా ఉండే బడులలో మంచిగా చదువుకుంటే ప్రతి పౌరుడు రేపటి విద్యావంతులు అయితారని ఆయన తెలిపారు.

# సంగారెడ్డి జిల్లా కోర్టులో లోక్ అదాలత్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా కోర్టులో లోకదాల కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కక్ష దారులు రాయితో కేసులతో పరిష్కరించుకునేందుకు లోక అదాలత్ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కశలతో కోర్టుల చుట్టూ తిరుగుతూ ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. నువ్వు పోకడ నేను పోకడ నీ పోకుండా ఇద్దరూ సరి సమానం కూడి లోకా అదా కార్యక్రమంలో పాల్గొని కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. కోర్టుల చుట్టూ ఊకే తిరుగుతుంటే జీవితాలు నాశనం అవుతాయని ఆమె తెలిపారు. ఇద్దరు రాజీపడి లోకా అదాలతో లో రాజీ చేసుకుంటే బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సత్వర న్యాయం అందుతుందని తెలిపారు కార్యక్రమంలో న్యాయమూర్తులు



పాల్గొన్నారు.

# పదిహేనవ 15 ఊర్స్ యే షరీఫ్ ఉత్సవాలు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో హజ్రత్ పిరానీ పిర్ గౌసియే అజమ్ దస్తగిరి చిల్లా షరీఫ్ గారి 15 ఊర్స్ ఏ షరీఫ్ ను జయప్రదం చేయాలని ఈరోజు %ఎం% రఫియొద్దిన్ గారు ప్రెస్ నోట్ విడుదల చేయడం జరిగింది . ఈ ఉర్సు స్థానిక డబల్ బెడ్ రూమ్ పక్కన సిద్దాపూర్ కాలనీ సదాసిపేటలో బుధవారం రోజున ఉదయం 11 గంటలకు దీపారాధన గంధం. మధ్యాహ్నం భోజన వసతి కలదు. కావున ఈ ప్రాంత భక్తులఅందరికీ మనవి చేయడం ఏమనగా కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు మరియు కార్మికులు కర్షకులు రైతులు అందరు ఈ ఉర్స్ కు హాజరై మేమిచ్చే అథిత్యన్ని స్వీకరించాలని మనవి ధన్యవాదాలు. ఆహ్వానించు వార ఎండి .రఫియోద్దిన్ ఖాద్రి. చిస్తీయా లాఖాబ్ .నోరోద్దిన్ మంతవలి డబుల్ బెడ్ రూం ప్రక్కన సిద్దాపూర్ పాల్గొంటారు

# కొండాపూర్ లో బడిబాట కార్యక్రమం

# సర్కారు బడిలోని చదివించాలి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో బడిబాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పండరి నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చేర్పించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ బోధన అందిస్తున్నట్లు చెపారు. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలతో పాటు నోటు పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. అలాగే భోజన వసతి ఉంటుందని తెలిపారు. గవర్నమెంట్ పాఠశాలలో చదివిన వారు పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్నారని ఆయన బడి పిల్లల తల్లిదండ్రులకు విపులంగా వివరించి



పిల్లల భవిష్యత్తు గురించి ఆయన వక్రీకరించారు.

# సంగారెడ్డి పట్టణంలోని బాబా నగర్ లో బడిబాట కార్యక్రమం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి మున్సిపాలిటీలోని బాబా నగర్ లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాడ కార్యక్రమాన్ని పాఠశాల హెచ్ఎం మనోహర్, సిఆర్పి దత్తు, ఉపాధ్యాయులు కలిసి శనివారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలకు ఉదయం పూట టిఫిన్లు మధ్యాహ్నం భోజనము, మరియు ఉచిత పుస్తకాలు ఉచిత డ్రెస్సులు ఉచితంగా బ్యాగులు కూడా గవర్నమెంట్ ఇస్తుందని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు ఉద్ఘాటించారు. జయశంకర్ సార్ వంటి వారు పెద్దపెద్ద ప్రొఫెసర్లు కూడా గవర్నమెంట్ స్కూల్లో చదివి పెద్దపెద్ద ఆఫీసర్లు అయినారని తల్లిదండ్రులకు వివరించారు. ప్రైవేట్ స్కూళ్లలో ఏమి చెప్పరు పుస్తకాలు పట్టిచ్చి మార్కులు వస్తాయని చెప్తారు కానీ పిల్లలు మానసికంగా ఒత్తిడి గురయ్యాయి లేనిపోని రోగాలు తెచ్చుకుంటారని తెలిపారు. అలాంటప్పుడు తల్లిదండ్రులు ఆలోచించి ఐదు సంవత్సరాలు పైబడిన పిల్లలందరినీ పాఠశాలలో చేర్పిస్తామని సూచించారు.

# హనుమాన్ భక్తులు ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత అభినందనీయం : పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్ర రెడ్డి



కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) :కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం అభివృద్ధికి హనుమాన్ దీక్ష బూనిన స్వాములు తమ వంతు విరాళంగా రూ.35,500/- (ముప్పే ఐదు వేల ఐదు వందలు) లతో వంట సామగ్రి ని అందించడం అభినందనీయమని బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి , ఆలయ కమిటీ అధ్యక్షుడు పేర్ని ధర్మారావు అన్నారు . గత 41 రోజులుగా హనుమాన్ దీక్ష చేపట్టిన హనుమాన్ భక్త బృందం స్వాములు జూన్ 1న హనుమాన్ జయంతి సందర్భంగా దీక్ష విరమణ చేశారు . సుమారు 70 మంది హనుమాన్ భక్తులు నిత్యం పూజలు చేసుకునేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేసి సహకరించిన సందర్భంగా ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు స్వాములందరూ కలిసి ఆలయానికి కావలసిన పలు వంట సామాగ్రిని శనివారం ఆలయ కమిటీ, బస్తీ కమిటీ సభ్యులకు అందజేశారు . ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాములు ప్రతి ఏడు మాల విరమణ అనంతరం ఆలయానికి కావలసిన సామాగ్రిని ఇతర వస్తువులను అందజేస్తూ ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు అన్నారు. ప్రతి ఒక్కరికి శ్రీ సీతారామాంజనేయ స్వామి కరుణాకటాక్షాలు సిద్ధిస్తూ అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దొడ్ల రాంరెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ , బస్తి ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ , సభ్యులు దశరథ్ , తడకల రాజిరెడ్డి గురు స్వాములు కృష్ణారెడ్డి, మారుజోడు శంకర్, కుల్ల రాజు, మినుముల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ చారి, ఎల్లకొండ జయకుమార్ గుప్త, మహేందర్, జగన్ మోహన్ రావ్, అజేయ్, శ్రీకాంత్, హరి, పుష్కన్ రెడ్డి, యాదగిరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం లో గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :అందోల్ మండలం నేరేడు గుంట గ్రామానికి చెందిన రేషన్ డీలర్ నరసింహులు శనివారం గుండెపోటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. 18 ఏళ్లుగా ప్రజా పంపిణీ వ్యవస్థలో తనదైన శైలిలో గ్రామంలోని ప్రజలకు ఎన్నో సేవలను అందించారు. ఈయన మృతి పట్ల మండల డీలర్ల సంఘం తీవ్ర సంతాపం తెలిపింది. ఎల్లప్పుడూ ప్రజల నికంలో ఉంటూ ప్రజల మనలలో పొందారని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రన్న జోగినాథ్ అన్నారు. ఆయన విలేజ్లో ఎవరికి సమస్యలు ఉన్నా ఆ సమస్యలను పరిష్కరించే వారిని, మేరగుంట గ్రామంలో ప్రతి మనిషికి చనువుగా ఉండే నర్సింలు చనిపోవడం ఊరు ప్రజలంతా సంతాపం తెలుపుతున్నారు.

# సంగారెడ్డి గ్రూప్ 1. పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలోని గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ శనివారం పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. 16 పరీక్ష కేంద్రాల్లో 9676 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. బయోమెట్రిక్ విధానం హాజరు ఉంటుందని వివరించారు. అభ్యర్థులు షూస్ వేసుకోకుండా చెప్పులు వేసుకుని రావాలని తెలిపారు ఇలాంటి ఆభరణాలు ఉండకూడదు అని తెలిపారు అలాగే చేతలకు మైంది కూడా ఉండరాదని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులను చూశారు అభ్యర్థులు గంట ముందుగా చేరుకోవాలని సూచించారు. 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా ఎవరిని అనుమతించమన్నారు.



# స్థానికుడికే పట్టం కట్టిన గూడూరు నియోజకవర్గం ప్రజలకు అభివందనాలు.

**సంక్షేమం,అభివృద్ధి మన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ అన్నతోనే సాధ్యం : అధికార ప్రతినిధి ఎల్లసిరి నాగార్జున.**

గూడూరు, వాస్తవ తెలంగాణ :సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం ఎన్డీయే కూటమి అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఘన విజయానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ గూడూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎల్లసిరి నాగార్జున కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ సునీలన్న విజయానికిపేదలు, రైతులు, కార్మికులు, యువత పెద్ద ఎత్తున తమ మద్దతు తెలియజేసి 20వేలకు పైగా మెజార్టీని కట్టబెట్టినందుకు రుణపడి ఉంటామన్నారు. ముఖ్యంగా అణగారిన సామాజిక వర్గాల వారు అండగా నిలిచి అత్యధిక మెజార్టీ సాధించేందుకు సహకారం అందించినందుకు అభినందనలు తెలియజేశారు.అన్ని సామాజిక వర్గాలకు అండగా,పేదల అభివృద్ధికి నిరంతర శ్రామికుడు డాక్టర్ పాశిం సునీల్ కుమారే అన్న ఆయన నియోజకవర్గ అభివృద్ధి,పేదలకు



అందుబాటులో ఉండి,అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో కష్టించి పనిచేసిన ప్రతి నాయకుడు,కార్యకర్తలకు శుభాభినందనలు తెలిపారు.శనివారం పాశిం సునీల్ కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాలు, పూలమాలతో సన్మానించి,సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రామోజీరావుకి సంతాపం తెలియజేసిన రాజ్య సభ సభ్యురాలురేణుకా చౌదరి



కూసుమంచి వాస్తవ తెలంగాణ: రామోజీ రావు గారి మరణం పట్ల సంతాపాన్ని ప్రకటించిన గౌరవ కేంద్ర మాజీ మంత్రివర్యులు రాజ్య సభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి ఈనాడు సంస్థల అధినేత పద్మ విభూషన్ శ్రీ చెరుకూరి రామోజీ రావు గారి మరణం పట్ల గౌరవ కేంద్ర మాజీ మంత్రివర్యులు, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి తీవ్ర దిగ్భ్రాంతి ని సంతాపాన్ని వ్యక్త పరిచారు... వారి అకాల మరణం అత్యంత బాధాకరమని, అయన మరణం తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు అన్నారు, కీర్తి శేషులు రామోజీ రావు గారి కుటుంబానికి శ్రీమతి రేణుకా చౌదరి ప్రగాఢ సానుబూతిని తెలిపారు

# వ్యక్తి నుంచి ఓ వ్యవస్థగా ఎదిగిన అక్షర యోధుడు రామోజీరావు



**గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు ఎస్.కే. జమాలుల్లా**

**మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు పూడ్చులేనిది**

ప్రధాన కార్యదర్శి, షోకాజ్ దినపత్రిక సంపాదకులు ఉడతా శరత్ యాదవ్ రామోజీరావు మృతికి గూడూరు పాత్రికేయుల సంతాపం

రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పాత్రికేయులు

గూడూరు, వాస్తవ తెలంగాణ : వ్యక్తి నుంచి ఓ వ్యవస్థగా ఎదిగిన అక్షర యోధుడు రామోజీరావు గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు ఎస్.కే. జమాలుల్లా అన్నారు. శనివారం గూడూరు ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో రామోజీ గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు చిత్రపటానికి పాత్రికేయులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన ఘనత రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావుకే దక్కుతుందన్నారు. 1936 నవంబర్ 16న కృష్ణా జిల్లా పెదపారుపూడిలో రామోజీరావు జన్మించారని, ఈనాడు దినపత్రికను ప్రారంభించి తెలుగునాట సంచలనం సృష్టించారన్నారు. 1974 ఆగస్టు 10న విశాఖ సాగర తీరంలో 'ఈనాడు'ను ప్రారంభించారన్నారు. ప్రారంభించిన నాలుగేళ్లలోనే పాఠకుల మానసపుత్రికగా ఈనాడు మారిందన్నారు. ఈనాడుతో పాటు కీలక మైలురాయిగా సితార సినీ పత్రిక నిలిచిందన్నారు. బహుముఖ ప్రజ్ఞ.. కఠోర సాధన, ఇదే రామోజీ అస్త్రాలన్నారు. నలుగురు నడిచిన బాట కాదు కొత్త దారులు సృష్టించడం ఆయన నైజమన్నారు. లక్ష్య సాధనకు దశాబ్దాలపాటు నిర్విరామంగా పరిశ్రమించిన యోధుడన్నారు. సామాన్య రైతుబిడ్డగా మొదలై వ్యాపారవేత్తగా రాణించారన్నారు.అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, షోకాస్ దినపత్రిక సంపాదకులు ఉడుతా శరత్ యాదవ్ మాట్లాడుతూ రామోజీరావు మరణించడం చాలా బాధాకరమన్నారు. భారతీయ మీడియాను విప్లవాత్మకంగా మార్చినదార్శనికుడన్నారు. జర్నలిజం, సినీ ప్రపంచంపై చెరగని ముద్ర వేసేశారన్నారు. మీడియాలో రామోజీరావు సరికొత్త ప్రమాణాలను నెలకొల్పారని, ఆయన్నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నామన్నారు. నిజాలను ప్రజలకు చేరవేయాలి, ప్రభుత్వాలు ప్రజల కోసం పని చేసేలా ఉండాలని తపించే వ్యక్తి చెరుకూరి రామోజీరావు అన్నారు. ఎక్కడో చిన్న రైతు కుటుంబంలో పుట్టి అచంచలమైన కష్టంతో ప్రపంచం మెచ్చే వ్యాపార సామ్రాజ్యాన్ని సృష్టించిన తీరు అనితర సాధ్యమన్నారు. ఎన్నో ఆటుపోట్లు. మరెన్నో అవమానాలు అన్నింటినీ ఎదురొడ్డి, రామోజీరావు ఈ స్థాయికి చేరారన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని ఈనాడు అనే మీడియా వ్యవస్థను స్థాపించి ప్రజలకు తోడుగా నిలిచారు. మార్గదర్శి చిట్‌ఫండ్, ప్రియా ఫుడ్స్, కళాంజలి లాంటి ఎన్నో వ్యాపార సంస్థల్ని స్థాపించారు. ప్రపంచంలోనే అతిపెద్ద సినిమా స్టూడియో రామోజీ ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేశారు. అతి తక్కువ సమయంలోనే జాతీయస్థాయి నెట్ వర్క్ గా ఈటీవీని విస్తరించారన్నారు. జనగర్జన సంపాదకులు సీనియర్ మనోహర్ రెడ్డి, తులసిరాజు, సురేష్, గుమ్మడి అనిల్ కుమార్ (నాని), శివ కుమార్, కిషోర్ నాయుడు, వెంకయ్య, రాజు, యువ పాత్రికేయులు లక్ష్మణ్, నిరంజన్, కృపా నిధి, వినయ్ కుమార్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో ఎవరికి రాని మెజారిటీ రఘురాం రెడ్డికి వచ్చింది

వాస్తవ తెలంగాణ ఖమ్మం: ఖమ్మం జిల్లా కూసుమంచి నాయకన్ గూడెం లో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్.ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలు జరిగిన ఇన్ని సంవత్సరాల్లో ఏ సభ్యుడికి రాని మెజారిటీ రఘురాం రెడ్డి కి వచ్చింది.ఆనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పరిష్కరిస్తా.గడిచిన పది సంవత్సరాల్లో రేషన్ కార్డు,ఇళ్లు ఇవ్వలేదు.పాలేరు నా సొంత నియోజకవర్గం మొదట విడతలో ఇళ్లు,రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తాం.తెలంగాణ రాష్ట్రం లో రాబోయే ఐదు సంవత్సరాల్లో అర్హులైన పేదలకు అందరకీ ఇళ్లు ఇస్తాం.అతి కొద్ది రోజుల్లోనే అర్హులైన వారికి అందరికీ తీపి కబురు అందుతుంది.ఫ్రీగా ఇవ్వాల్సిన కరెంటు కోసం అర్హులైన వారు అప్లై చేసుకోండి.గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీసి వాటిలో పేదలకు ఇళ్ళు నిర్మాణం చేస్తాం.ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజి లు నిర్మాణం చేయిస్తాం.పాలేరు నా



ఇళ్లు కాబట్టి మీరు ఇచ్చిన పదవితో మీ కోరికలు అన్నీ తీరుస్తా.

# బోనాల పండుగ సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 08 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో కల్హేర్ మండలం పోమ్యా నాయక్ తండాలో శనివారం బోనాల కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి సబ్యులు కే శ్రీనివాస్ పాల్గొని బోనాల కార్యక్రమంలో ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవదాస్ ,ఫహీమ్ ,లతీఫ్,సత్యగౌడ్, బాల్ రెడ్డి, నారాయణఖేడ్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ కుమార్ ,రాఘవేంద్ర, చాంద్,శంకర్,పండరి,గోవింద్, మరియు తండా వాసులు పాల్గోనడం జరిగింది.



# ఐఎఫ్టియు రెండో మహాసభలు ప్రారంభం



కూసుమంచి వాస్తవ తెలంగాణ: ఈరోజు పాలేరు లో జరిగిన ఐ ఫ్ టీ యు పాలేరు ఏరియా రెండవ మహాసభలు గోసు పుల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహా సభలకు ప్రారంభ ఉపన్యాసం ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఏ,ఎంకన్న ప్రసంగిస్తూ ఆటో మోటార్ వాహన రంగ కార్మికులకు చట్టబద్ధత కల్పించాలని గ్రామపంచాయతీకార్మికులకు ఆశాలు అంగన్వాడీలు విద్య వైద్యం వంటి ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు మహిళా కార్మికులకు వేతనంతో కూడిన ప్రసూతిసెలవులు కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలంటే కార్మిక వర్గం తమ హక్కుల రక్షణకై ఐక్య పోరాటాలు చేస్తేనే పాలకవర్గాల మెడలు వంచి తమ హక్కులు రక్షించుకోగలుగుతారని అన్నారు. అనంతరం ముఖ్య వక్తగా పాల్గొన్న ఐఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తమ హక్కులను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు బహుళ జాతి కంపెనీలకు కార్మికుల శ్రమను అప్పనంగా దోచిపెడుతూ కార్మిక చట్టాల సవరణ పేరుతో 29 కార్మిక చట్టాలను నాలుకోడ్ లుగా మారుస్తూ కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేస్తున్నాడు.రెక్కలు తప్ప సొంత ఆస్తులు లేని అసంఘటిత కార్మిక వర్గం, తమ హక్కుల రక్షణకై ఉద్యమించాలని మరోపక్క ప్రభుత్వ రంగాల్లో పనిచేసే కార్మిక వర్గం సమాన పనికి సమాన వేతనం పోరాటం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మహాసభ అనంతరం 200 మంది కార్మిక వర్గంతో పాలేరులో భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ పాలేర్ డివిజన్ కార్యదర్శి బందేల వెంకయ్య, ఖమ్మం జిల్లా నాయకులు శివలింగం, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు. ఐ ఎఫ్ టి యు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, శీలం లెనిన్.ఉపేందర్, చాపల నత్యనారాయణ,పోటు నాగేశ్వరావు, ఎడవల్లి గురువారెడ్డి. కొమ్ము రోశయ్య.చింతల రామ్మూర్తి.ఆర్ జనార్దన్ సింగ్, గొడుగు విజయ్, ,యాకోబు హుస్సేన్, వెంకన్న, మాధవరావు, వెంకటేశ్వర్లు, నాగయ్య. తదితరులు పాల్గొన్నారు

# బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి





సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 08 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నియోజకవర్గంలోని నాగల్ గిద్ద మండలం లోని దామరిగిద్ద గ్రామంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు.అనంతరం ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ.మన జీవితాల్లో విద్య అని చాలా ముఖ్యమని అన్నారు.విద్య ఉంటే ఎక్కడైనా ధైర్యంగా బ్రతకోచని అన్నారు.గత ప్రభుత్వం విద్య ని పట్టించుకోలేదని కానీ మాన ప్రభుత్వం మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు విద్య పై ప్రత్యక దృష్టి పెట్టారు అని అన్నారు ..ఉపాధ్యాలు కూడా విద్యార్థులపై ప్రత్యక దృష్టి పెట్టాలని ఆదేశించారు.తల్లితండ్రులు కూడా ఒకసారి ఆలోచించాలని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలో ప్రొదున్న టిఫిన్ తో పాటు మధ్యన భోజనం పెడుతున్నారు అలాగే పుస్తకాలు , యూనిఫామ్ లు ఫ్రీ గా ఇస్తున్నారు , ప్రైవేట్ స్కూల్ లో పిజు కట్టి ఇబ్బందులు పడవద్దు అని అన్నారు.నేను కూడా విద్య , వైద్యం పై ప్రత్యక దృష్టి తో ముందుకు వెళ్తున్నని నా ఈ 5 సంవత్సరాల టర్మ్ లో రాష్ట్రం లో ఒక మోడల్ గా చేయాలని నా కోరికని అన్నారు. అలాగే గ్రామాల్లో కళ్యాణ లక్ష్మీ చెక్కులు వస్తాయని కొంత మంది తల్లిదండ్రులు తొందరగా పెళ్లి చేస్తున్నారని అలా చేయవద్దు అని అడపిల్లని బాగా చదివించాలని కోరారు .మనకు ఉన్న ఒక స్లోగన్ లిపనికెందుకు తొందర చదువుకొ ముంధర దీనితో పాటు మనం అమ్మాయిల తల్లిదండ్రుల కోసం ఒక కొత్త స్లోగన్ తీసుకుందాం లిపెళ్లి ఎందుకు తొందర చదివించండి ముందర అనే నినాదంతో విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ శాసన సభ్యులతో పాటు పాఠశాల ప్రదనోపధ్యులు , ఉపాధ్యాయులు మరియు సీనియర్ నాయకులు సంగన్న , రామచందర్ రెడ్డి , విద్యాసాగర్ రెడ్డి , బెల్లపూర్ మాజీ సర్పంచ్ డిగంబర్ రెడ్డి, ఎంపీపీ జయశ్రీ మోహన్ రెడ్డి ,రాజు ,మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి , పాషా , మండల మరియు గ్రామ స్థాయి నాయకులు

# జహీరాబాద్ ఎంపీకు శుభాకాంక్షలు తెలిపిన ఖేఢ్ డీఎస్పీ వెంకటట్ రెడ్డి, ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 08 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ స్వగృహంలో శనివారం ఖేఢ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, స్థానిక ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించిన సురేష్ షేట్కార్ కు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం



# అర్హులైన వారికి మొదట ఇండ్ల నిర్మాణం రెండవ విడత ఇళ్ల స్థలాలు ఇస్తాము

కూసుమంచి వాస్తవ తెలంగాణ: మొదట విడతలో ఇళ్లు...!రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తాం..!! కూసుమంచి మండల పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి : అర్హులైన పేదలందరికీ మొదటి విడతలో ఇళ్లు....రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా నాయకన్ గూడెం, భగత్ వీడు తండా, మంగళి తండా, ఈశ్వర మదారం, రాజుపేట బజార్, రాజు పేట, గోరిలపాడు తండా, హిరామాన్ తండా, పెరిక సింగారం, జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ, మల్లేపల్లి, గట్టు సింగారం, గంగబండ తండా, లింగారం తండా, కోక్యా తండా, లోక్యా తండా, నేలపట్ల, అగ్రహారం, మునిగేపల్లి గ్రామాలను సందర్శించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలు జరిగిన ఇన్ని సంవత్సరాల్లో ఏ సభ్యుడికి రాని మెజారిటీ రఘురాం రెడ్డి కి వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలన్ని పరిష్కరిస్తానన్ని హామీ ఇచ్చారు. గడిచిన పది సంవత్సరాల్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రేషన్ కార్డు,ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు తన సొంత ఇళ్లు కాబట్టి అక్కడి ప్రజలు ఇచ్చిన పదవితో వారందరి కోరికలు



తీరుస్తానన్నారు.
రాబోయే మూడు సంవత్సరాల్లోపే పాలేరులోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. అతి కొద్ది రోజుల్లోనే అర్హులైన వారందరికీ తీపి కబురు అందుతుందని తెలిపారు ఉచిత కరెంటు కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీసి వాటిలో పేదలకు ఇళ్ళు నిర్మాణం చేస్తామని తెలిపారు. ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేయిస్తామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మంత్రి తో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు,

# అక్షర యోధుడికి అశ్రు నివాళి




ఆర్మూర్ జూన్ 08, వాస్తవ తెలంగాణ న్యూస్ :పత్రికా రంగంలో కొత్త పుంతలు తొక్కించి, తనదైన ముద్ర వేసిన అక్షర యోధుడు, రామోజీ గ్రూప్ సంస్థలు, ఈనాడు పత్రిక చైర్మన్ రామోజీరావుకు ఆర్మూర్ జర్నలిస్టులో అశ్రునివాళ్లు అర్పించారు. గత కొన్ని దశాబ్దాలుగా పత్రిక రంగంలో ఆయన చేస్తున్న సేవలకు కేంద్ర ప్రభుత్వం రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ గతంలోనే ప్రధానం చేసిన సంగతి తెలిసిందే. ఈనాడు పత్రిక, ఈటీవీ ఛానల్ తో అందరికీ సుపరిచితులైన వ్యక్తి, విలువలతో కూడిన జర్నలిజం చేశారన్నారు. ప్రతి తెలుగు వాడి నాడీ పట్టుకుని ఉషోదయపు వెలుగులు పంచాలని ఆయన చేసిన కృషి నిర్విరామమని జర్నలిస్టులు కొనియాడారు. పత్రికా రంగంలో ఆయన అవలంబించిన విధానాలు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఆర్మూర్ జర్నలిస్టులు నెమలి ప్రశాంత్, పుట్టి మురళీ, కలిగోట చిన్న, మనోహర్, సంజీవ్, సందీప్, క్రాంతి, దినేష్,వినోద్, చేతన్, రాకేష్, రితీష్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ కు పీసీసీ ఇవ్వాలి

మానూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ రావు పటేల్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 08 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో మానూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ రావు పటేల్ శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్ కు పీసీసీ అధ్యక్ష పదవి పగ్గాలు ఇవ్వాలని మానూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ రావు పటేల్ అన్నారు.తదుపరి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కోసం అనేకం త్యాగాలు చేసిన కుటుంబం వారిదన్నారు. కాంగ్రెస్ అంటే ఒక విధేయుడిగా ఉండి నిరంతరం పని చేశారన్నారు.పీసీసీ అవకాశం ఇస్తే ఒక బీసీ నాయకుడిగా సేవలందిస్తారని పేర్కొన్నారు.



# మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన యూనిఫామ్ పంపిణీకి సిద్ధం

### డి.పి.ఎమ్ జయరీ

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 08 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో సమాఖ్య కార్యాలయంలో మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని శనివారం డి.పి.ఎమ్ జయరీ సందర్శించారు.అనంతలం డి.పి.ఎమ్ జయరీ మాట్లాడుతూ..మానూర్ మరియు నాగల్గిద్ద మండల సంబంధించిన పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే పాఠశాల యూనిఫామ్ పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏపీఎం వంశీకృష్ణ, నాగల్గిద్ద ఏపీఎం అనంతయ్య, స్థానిక సీసీలు, రాములు, సంగయ్య, నాగమణి, తుకారాం,జయప్ప సాయిలు, అకౌంటెంట్ సంజీవ్ పాల్గొన్నారు.



# ఖేడ్ లో మెగా లోక అదాలత్ లో 473 కేసులు పరిష్కారం



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 08 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో శనివారం డిఎస్పి సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిన కేసులను కోర్టుల చుట్టూ తిరుగుతున్న బాధితులకు మెగా లోకాదాలతో ఇరువార్గాల రాజీ మేరకు కేసులను పరిష్కరించుటకు లోక ఆదాలతో నిర్వహించారు.అనంతరం ఇందులో ఇరువర్గాల బాధితులు అంగీకారం మేరకు 473 కేసులు పరిష్కరిస్తున్నట్లు నారాయణఖేడ్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి శ్రీధర్ మందాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది లక్ష్మణ్ రావు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సారెడ్డి నరసింహారావు భోజిరెడ్డి సంగమేశ్వర్ రెడ్డి న్యాయవాది నారాయణఖేడ్ ఎస్సై విద్యా

# అమ్మ ఆదర్శ పనులను సందర్శించిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి





సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 08 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో డోవుర్ తండా లో గల ప్రాథమిక పాఠశాలలో శనివారం అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను సందర్శించిన నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....తనిఖీ చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాల రిపైరింగ్ నిధులు మంజూరు చేసినందున , రిపైరింగ్ పనులని తనిఖీ చేయడం జరిగింది ...విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్కోవలని ఉపాధ్యాయుని ఆదేశించడం జరిగింది.తదుపరి పనులలో ఎలాంటి నాణ్యత తగ్గకుండా చూడాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సీనియర్ నాయకులు ధోవుర్ సంగన్న , మాజీ సర్పంచ్ డిగంబర్ రెడ్డి , కరముంగి మాజీ సర్పంచ్ గుండె రావు పాటిల్ , %=ఖూాాజు%

# నీట్ ర్యాంకర్లకు సన్మానం



ఆర్మూర్ జూన్ 8 వాస్తవ తెలంగాణ న్యూస్ :నీట్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన ఆర్మూర్ విద్యార్థులు చేపూర్ నిశాంత్, కోట సిరి లను ఈరవత్రి రాందాస్ ఫౌండేషన్ ట్రస్టు ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ట్రస్టు వ్యవస్థాపకులు, ప్రముఖ సీఏ ఈరవత్రి రాజశేఖర్ ట్రస్టు ప్రతినిధులు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి శాలువలు, జ్ఞాపికలతో సత్కరించి స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు. నీట్ పరీక్షలో జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఆర్మూర్ కు గర్వకారణంగా నిలిచారని పేర్కొన్నారు. వైద్యులై ఆర్మూర్ ప్రాంతానికి సేవలందించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ట్రస్టు ప్రతినిధులు గోసికొండ అశోక్, లింబాద్రి గౌడ్, రాంప్రసాద్, చేపూర్ గణేష్, మల్లేశ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, భోజ గౌడ్, కోట నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# శరీర దారుఢ్యానికి క్రీడలు



### మొక్కలు నాటిన వాలీబాల్ క్రీడాకారులు
### మన్సూరాబాద్ చెరువు వద్ద వాలీబాల్ గ్రౌండ్ ఏర్పాటుకు సహకరించాలి

ఎల్బీనగర్, జూన్ 8, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:శరీర దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయని వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు వి.సత్యనారాయణ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ చెరువు సమీపంలో శనివారం ఉదయం వాలీబాల్ క్రీడాకారులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మన్సూరాబాద్ చెరువు వద్ద మొక్కలను నాటామని తెలిపారు. ఇంటికో చెట్టు ప్రగతికి మెట్టు నినాదంతో మొక్కలను నాటుతున్నామని తెలిపారు. ప్రతిఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని కోరారు. మన్సూరాబాద్ చెరువు వద్ద ఉన్న క్రీడాకారులమంతా ఏకతాటిపైకి వచ్చి అసోసియేషన్ ను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. వ్యాయామానికి సమయం కేటాయించాలి సీనియర్ వాలీబాల్ ప్లేయర్లు రాములు గౌడ్, బట్టు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలని సూచించారు. మన్సూరాబాద్ చెరువు వద్ద ప్రతిరోజూ వాలీబాల్ ఆటలను ఆడేందుకు క్రీడాకారులు వస్తున్నారని, క్రీడాకారులకు చెరువు వద్ద క్రీడలు ఆడే విధంగా సౌకర్యాలు కల్పించాలని వారు ప్రజాప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు అయితగోని నవీన్ గౌడ్, సాయి, శివ, నాగరాజు, అరుణ్ కుమార్, అరవింద్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

**తారా ప్రభుత్వ కళాశాల**

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డిలో జిల్లా. సదాశివపేట ఎన్ఎస్ఎస్ విభాగాలు, ఎన్ వై కే లు, విత్ యు ఫౌండేషన్ సహకారంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. తమ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా వివిధ రకాలైన మొక్కలను నాటడం జరిగిందని, మొక్కలు వాతావరణంలోని ప్రమాదకరమైన కార్బన్డయాక్సైడ్ వంటి వాయువులను పిలుచుకొని, జీవరాశికి కావలసిన ఆక్సిజన్ ను అందిస్తాయని ప్రతి ఒక్కరు కనీసం సంవత్సరంలో ఒక మొక్క నైనా నాటి దానిని పరిరక్షించడం వృత్తిగా పెట్టుకోవాలని తెలిపినారు. చెట్లు పర్యావరణ పరిరక్షణలో ప్రధాన పాత్రను వహిస్తాయని, ప్రపంచంలో ఆధునికీకరణ, నగరీకరణ పేరుతో మానవుడు అడవులను నరికి వేయడం చాలా ఆందోళనకరమని, ఇది భూమిపై వేడి తాపాన్ని పెంచి, గ్లోబల్ వార్మింగ్ కు కారణం అవుతుందని, ఇది అదే విధంగా కొనసాగితే భవిష్యత్తు తరాల మనుగడమే ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపినారు. కావున పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ చెట్లను పెంచడంలో భాగం పంచుకోవాలని, చెట్లు మానవుడికి అన్ని రకాలుగా ఉపయోగపడుతున్నాయని, అటువంటి చెట్లను నరికి వేయకుండా ప్రతి ఒక్కరూ అడవుల పెంపకాన్ని ప్రోత్సహించాలని



,అప్పుడే ఈ భూమిపై జీవరాశి మనుగడకు అవకాశం ఉంటుందని తెలిపినారు. తమ కళాశాలలో ఈరోజు నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి కావలసిన చెట్లను హైదరాబాదు కేంద్రంగా పనిచేస్తున్న విత్ యు ఫౌండేషన్ సమకూర్చిందని, తాము ఫౌండేషన్ సహకారంతో ప్రతి నెల కనీసం 1500 రూపాయల విలువ కలిగిన చెట్లను నాటడం విధిగా పెట్టుకున్నామని, ప్రధానంగా తమ కళాశాల తరపున విత్ యు ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ పద్మజ, కళాశాల బోధన మరియు బోదనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రండి మన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం..



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మండలం నాగులపల్లి గ్రామంలో నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని నాగులపల్లి గ్రామంలో తూప్రాన్ మండల నోడల్ అధికారి పార్వతీ సత్యనారాయణ బడిబాట కరపత్రాన్ని విడుదల చేస మొదటి రోజు నిర్వహించినటువంటి ప్రొఫెసర్ జయ శంకర్ బడిబట కార్యక్రమన్ని గురువారం రోజున ఏఏపిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామని , ఇంటింటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు, పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటేనే ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తారని మన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేరిపిద్దాం వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం అని ప్రధానోపాధ్యాయులు కోటి నర్సింగరావు పేర్కొన్నారు , ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కమల, ప్రధానోపాధ్యాయులు కోటి నర్సింగరావు, ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, యశోద, సుజాత, జ్యోతి, గ్రామ కార్యదర్శి సంతోష్, గ్రామ పెద్దలు అబ్బూరి బాలేష్ , దుర్గయ్య, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక అలంకరణ తో భక్తుల కోసం శ్రీ నల్లపోచమ్మ అమ్మవారు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 06 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున అతి పూరితమైన ప్రసిద్ధి చెందిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఏడు వారాలు మహోత్సవం సందర్భంగా ఈ రోజు నాలుగోవ గురువారం శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి అమ్మవారికి పంచామృతాలు, గంగాజలంతో అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారికి నుదుట పసుపు కుంకుమ తిలకం దిద్ది పట్టువస్త్రాలు సమర్పించి,పలు ద్రవ్యాలు వివిధ రకాల సుగంధ పుష్పాలంకరణ చేశారు.తదుపరి అమ్మవారికి ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి అమ్మవారికి హారతి సమర్పించి నైవేద్యం నివేదన చేశారు.



# నాగల్గిద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ గెలుపు సంబరాలు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 06 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలంలో నిన్న వెలువడిన ఎన్నికల ఫలితలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ భారీ మెజారిటీ తో గెలవడం తో ఈరోజు నాగల్గిద్దా మండల్ కేంద్రంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ ఆధ్వర్యంలో లో బాణా సంచాలు కాల్చి పెద్ద ఎత్తునా సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమం లో %జూఖుఎం% చైర్మన్ శ్రీకాంత్,ఎంపీటీసీ పండరి నాథ్, సంజీవ్ పాటిల్.మాజీ సర్పంచ్ బస్వారాజ్, శాంతయ్య స్వామి.సంతోష్ పటేల్, సోపాన్ రావు పటేల్,విజయ్ కుమార్ స్వామి, ఓంకార్ స్వామి, సచిన్ పాటిల్.అనిల్ పాటిల్. రహీం.అమరేష్.మల్లికార్జున స్వామి.ఓంకార్.చెందు బరమశెట్టి.రాజు కోటే.గణపతి.బాబూరావు.నాందేవ్ .సుభాష్ . మరియూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలరు

# జహీరాబాద్ ఎంపీ కు శుభాకాంక్షలు తెలిపిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 06 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :

దేశం వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపు పోందిన సందర్భంగా గురువారం హైదరాబాద్ స్వగృహంలో నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఎంపీ సురేష్ షేట్కార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఖేఢ్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులకు ప్రతి ఒక ఓటర్లకు

# రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన డిసిసిబి చైర్మన్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహను ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ గురువారం సంగారెడ్డి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి గారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్ శాఖ పరమైన అంశాలను మంత్రితో చర్చించారు. రైతులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని, సకాలంలో రైతులకు రుణాలు అందించాలని చైర్మన్ దేవేందర్ కు మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. రైతులకు శాఖపరమైన ఇబ్బందులు ఏవి కలవకుండా చూడాలని చిట్టి దేవేందర్ కు సూచించారు.



# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మారపల్లి గ్రామంలో నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని. కొండాపూర్ ఎంఈఓ భీమ్ సింగ్ అన్నారు. కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజీవరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పిల్లలు గవర్నమెంట్ పాఠశాలలో చదువుకుంటేనే ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తారని ప్రధానోపాధ్యాయుడు సంజీవరావు తెలిపారు.

# శనీశ్వరుడికి మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు.

సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ జహీరాసంఘం మండలంలోని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమం ఆవరణలో గురువారం మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనీశ్వరునికి వేద పండితుల మంత్రోచ్ఛానాల మధ్య ఆశ్రమ పీఠాధిపతి ఆవోదూత గిరి మహారాజ్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు దస్తగిరి ఆశ్రమంలో శనీశ్వరుడికి పూజలు చేస్తే శని తొలగిపోతుందని ఆవదూత మహారాజ్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి టిపిసిసి కార్యనిర్వాక అధ్యక్షురాలు డాక్టర్ గీతారెడ్డి తదితరులు హాజరయ్యారు.



# కార్యకర్తల కృషి ఫలితంగానే మెదక్లో బిజెపి ఘనవిజయం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా కార్యకర్తల అందరి కృషి ఫలితంగానే మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి విజయం సాధించిందని జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలు అధికార పార్టీని కాదని బిజెపి ఓట్లు వేసినట్లు తెలిపారు. కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని పీఠాన్ని అలంకరిస్తున్నారని వివరించారు. మెదక్ జిల్లాలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా రఘునందన్ రావును కార్యకర్తల కృషి ఫలితమే ఆయన విజయమని ఆమె తెలిపారు



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపురం కలిసిన గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు



కూసుమంచి వాస్తవ తెలంగాణ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు 07.06.2024 తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు హైదరాబాద్ లో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.. ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన రాయల నాగేశ్వరరావు గారిని అభినందించారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028